చిన్నకథ

గతితప్పిన బ్రతుకులు ★

రచన
శ్రీ ముద్దంశెట్టి హనుమంతరావు

ఆరో చిన్న పల్లెటూరు. ఆ పల్లెటూరికి ఎదిగడాల దూరంలో మాలపల్లె వుంది. మాలపల్లెలో పిల్లుమనుచూస్తే ఏడు పూరిగుడిశలు వుంటాయి. పూరిబిడ్డల్లో చాలమంది కొడ్డో గొప్పో పనిచేసుకున్నవాళ్ళే. ఆ పూర్లో ఇంకా అస్పృశ్యత అమల్లోనే వుంది. పల్లెకు ప్రక్కగా నది పారుతూంటంవల్ల పంటలకు నీటికొరత లేకపోయింది. కాస్త స్థితిపాస్తులున్న వాళ్ళు ఈ రేషన్‌రోజుల్లో మరీ దనవంతులై పోయారు. అప్పలనాయుడాపూర్లో హోటలుపెట్టి నైతు. రమారమి నూరు ఎకరాల మాగాణీ, ఎనభై ఎకరాల మెట్ట వుంది. ఎంతోమంది నౌకర్లు అతనిదగ్గర పనిచేస్తున్నారు.

అప్పలనాయుడు దగ్గరున్న నౌకర్లలో కొండయ్య ఒకడు. మాలపల్లెలో ఓ పూరిగుడిశె కొండయ్య నివాసం, కొండయ్య భార్య, యిద్దరు పిల్లలతో కాపరం చేస్తున్నాడు. మాలపల్లెలో కొండయ్య మాటంటే యెంతో విలువ. ఏపనైనా ఆలోచించి మరీ చేస్తాడని ప్రతీతి. తక్కినవారిలా దిన మజూరీకి కాకుండా నెల జీతానికి అప్పలనాయుడు దగ్గర పని చేస్తున్నాడు. రోజుజూలీకయితే పంటకాలంలో తప్ప, యితర కాలాల్లో పనిపాటు లేకుండా యింట్లో కూర్చోవటం, రెక్కాడితే పొట్టనిండే కడుపులో చేతులుపెట్టుకున్నట్లుంటుందని తెలుసతడికి. మాలపల్లెలో ఎక్కువ పొలికి మల్లె తినేస్తూనూ త్రాగియేస్తుగదు. అందుకే వూరిలో వారికి చాలమందికి కొండయ్యంటే యెక్కువ నమ్మకం.

నాలుగేళ్ళ నుండి అప్పలనాయుడి దగ్గర పనిచేసే మంచి అనుభవం, అతని అభిమానం సంపాదించుకున్నాడు కొండయ్య. ఉదయం లేచింది మొదలు సాయంత్ర మయ్యేవరకు యజమాని యింట్లోనే వుండేవాడు. ఏమి పెట్టినా మధ్యాహ్నం గంజి త్రాగటానికి మాత్రం పోయేవాడు యింటికి. యజమానుల అభిమానం సంపాదించాడు కాని, అభిమానంతో కడుపు నిండుతుందా? గడ్డు కాలం వస్తున్న కొలది, ఇంట్లో గడవటం కష్టంగా వుంది కొండయ్యకు. కాలం మారింది. వస్తువుధరలు పెరిగినవి. అప్పలనాయుడు యిస్తూన్న నెలజీతం ఇరవై దినాలకే చాలకుండా వుంది. రెండుమూడు సార్లు యజమానితో విన్నవించుకున్నాడుకూడా జీతం యెక్కువచెయ్యమని-కాని లాభం శూన్యం. వేరేమార్గంలేక ఆ యజమానిదగ్గరే వుండిపోయాడు.

ఆ రోజు సాయంకాలం ఆరు గంటలు దాటింది. మాలపల్లెలో కొందరు తప్పత్రాగి తందనాలాడుతున్నారు. యేటినుండి చల్లనిగాలి విస్తోంది. కొండయ్య కాళ్ళుద్దుకుంటూ కొంప చేరుకున్నాడు. ఇంట్లో ఓ మూల కొరుడు కట్టిన దీపం మసుకుతూవుంది. చంటిపిల్లాడు పిడుకున్నాడు నిశ్చలంగా. పెద్దబ్బాయికి 8 యేళ్లు వుంటాయి. వారుమాత్రం "ఆకలని" తల్లిదగ్గర మారాం చేస్తున్నారు.

"వుండు నాయనా! అయ్యవచ్చింతరువాత బియ్యం తెస్తే వండుతా" అని ఓదారుస్తున్న భార్య మాటలు, అప్పుడే వస్తున్న కొండయ్య గుండెల్లో బల్లెంలా గ్రుచ్చుకున్నాయ్, అతడికి మాత్రం తెలీదూ—యింట్లో యేముందో? మధ్యాహ్నం కూడా వున్న కాస్త గంజి త్రాగటానికి మాత్రం యింటికి వచ్చేవాడు కొండయ్య. కాలం మారింది. వస్తువుధరలు పెరిగినవి. అప్పలనాయుడు యిస్తూన్న నెలజీతం ఇరవై దినాలకే చాలకుండా వుంది. రెండుమూడు సార్లు యజమానితో విన్నవించుకున్నాడుకూడా జీతం యెక్కువచెయ్యమని-కాని లాభం శూన్యం. వేరేమార్గంలేక ఆ యజమానిదగ్గరే వుండిపోయాడు.

"మీవదినా! ఆ పిల్లలు" అని పలకరిస్తూ అంటుంటే పంపుల కిళ్ళల్లో నీళ్ళు బోట బోటా కారినయ్. నూరమ్మ యాలోగా కొండెం ధాన్యం తీసుకపోయి దంచుకొచ్చి కానింత గంజికాచింది. కుర్రాడు అన్నం తిని రేపటికూడా నీరసంలో, గంజి కాస్త త్రాగాడు. ఇంకా పసిపుడుపోద్దులో దూపుడు తూనే వున్నాడు.

పసికిందటి ప్రొద్దయింది కొండయ్యకు కోడుకు పరిస్థితి కన్నారామాన్తా. యేలా పోతాడు? కోడుకుదగ్గర కనిపెట్టుకు కూర్చున్నాడు నాయంకాలం ఆ కాస్తవున్న గంజయినా త్రాగనేయ మన్నాడు. వైద్యుణ్ణి తీసుకురావాలనుకొన్నాడు. కాని పల్లెటూరెవరు? ప్రాణాణ కులప్రుడైన వైద్యుడు మాలపల్లె కెలావస్తాడు? వైద్యుడి కిచ్చేయడు కొండయ్య దగ్గరమాత్రం ఏముంది? చేసేదిలేక కొడుకు కష్టం చూస్తూ వూరుకున్నాడు. రాత్రి దంపుకు లిచ్చుకు తెప్పవేయకుండా కుర్రాడి ప్రక్కనే వున్నాడు. రాత్రి రెండు గంటలకు ఆయాసంలో చుట్టుకొంటూ కుర్రాడు కిళ్ళు మూశాడు ఎలదుండులు భోరున యేడ్చారు కడుమీదపడి ఇదుగుపొడుగువాళ్ళు కొందరు వచ్చి సానుభూతి జూపారు.

కొండయ్య విషయంలో ఆ రాత్రి చాల చెడ్డరాత్రి కిష్టాలు ఒంటరిగా రావని వూరికే అన్నారా కివులు. ఆ రాత్రే అప్పలనాయుడు కొట్లో దొంగలు పడి ధాన్యపుబస్తాలు దొంగిలించుపోయారు. తెలతెలవారుతుండగనే ఈ సంగతి వూరివారందరికీ తెలిసిపోయింది. ఒకరిమెంట ఒకరు (నాలమంది) అక్కడికి పోయి పరామర్శ చేయటం మొదలెట్టారు. కాని కొండయ్య దంపతులు తమ అసహాయత పిల్లనే కొడుకు మరణించాడని దుఃఖిస్తున్నారు.

అప్పలనాయుడి దొంగతనం విని ఆశ్చర్యపోయాడు. ఒక్కసారి మనసు కొండయ్యపైకి మళ్ళింది క్రిందటిరోజే కొండయ్యతీసుకు యిమ్మని అడగటం, మధ్యాహ్నం అసలు పనికే రాకపోవటం అనుమానాస్పదములై, కొండయ్యే యీ దొంగతనానికి కారకుడని తలంచాడు. కొండయ్య పరిస్థితి అతనికేం తెలుసు? తెలిసినా నాయుడు నమ్మేవాడేగాని చింతించేవాడుకాడు.

పొద్దిగా తెల్లవారింది. కొండయ్య యిరుగు పొరుగుల సహాయంతో కొడుకు శవాన్ని తీసుకుపోయి నదిలో వేసిన యిసుక దిబ్బలో పాతిపెట్టాడు. అదేమరువలేని కార్యం. అంత కంటె యేంచేయగలడా పేదవాడు? దీనికంటటికి కారణం యెవరో కొండయ్య అనుహించుకొనే లేదు.

అప్పలనాయుడు తన పోయిన ధాన్యం గూర్చిన కూపీ తీసేందుకు పట్టణంనుంచి పోలీసుని రప్పించాడు. పోలీసువాళ్లు ఎనిమిది గంటలకే కాపుమీద వచ్చి చేరుకున్నారు. వారు దగ్గర దగ్గరున్న గ్రామాన్ని గాలిచేస్తున్నారు. కొండయ్య ఎప్పటికీ రాకపోవటంచూచి రెండు సార్లు కబురుపంపించాడు నాయుడు. కొండయ్య గుడిశెలో వుంటేగా. అసలు సంగతి విన్నవించుకున్నారు వెళ్ళినవాళ్లు. నాయుడు దాన్ని నమ్మలేదు. అది వట్టి అబద్ధం అన్నాడాధనికుడు. మరింత బలపడింది నేరస్థుడిమీద నేరం.

కొండయ్య యిల్లుచేరుకుండేసరికి పదవుతుంది. సూరమ్మ నెత్తినోరూ కొట్టుకొని ఏడుస్తుంది. చంటిపిల్లాడు గోలచేయలేక మౌనం వహించాడు. కొండయ్య విచారంలో ధైర్యం తెచ్చుకొని భార్యను ఓదార్చాడు. అప్పుడే మరో కబురొచ్చింది నాయుడి దగ్గరినుండి. నాయుడికేమో వినటంతో కోపం పుట్టికొంది. మాలపల్లెలో కొందరు వ్యక్తులు నాయుడి దగ్గరకు మరి పోవద్దన్నారు. కాని కొండయ్య సహనం చూపుతూ, యీ ఒక్కసారి పోవాలని మర్యాదగా వాళ్ళకి జవాబిచ్చాడు. ఉదయం లేచింది మొదలు అప్పటివరకూ మంచినీళ్ళయినా త్రాగలేదు. ధాన్యం యింట్లో వున్నా వండితేకదా రేవదు?

ఖాళీ కడుపుకోనే యజమాని యింటికి పోయాడు కొండయ్య. నాయుడు యింట్లో అటూ, యిటూ పచారుచేస్తున్నాడు. కొండయ్య వందంపెట్టి నిల్చున్నాడు.

"ఏంరా నిన్నసు రాలేదు సరికదా యివ్వాళ కూడా నేను కబురంపినవరకు రానని ప్రతిజ్ఞ పట్టావా?" కోపంగా అడిగాడు. తెలిసివుండీ కూడా అడుగుతున్నాడన్న కోపం మరింత హెచ్చింది కొండయ్యలో.

"నన్నంతా మా అబ్బాయి చాల ప్రమాదస్థితిలో వుందెనండి—రాత్రి చచ్చిపోయాడు కూడా. పాతిపెట్టి యిప్పుడే యేటినుండి తిరిగి వస్తున్నా." యీ మాటలంటున్నా ఆ కనిలో విచారమన్నది కలుగలేదు కొండయ్యకు.

"నంగనాచి—అన్నీవేషాలు—నచ్చిఅబద్ధాలు. అబద్ధ మాడుతూపోతే యేం పోయిందీ?"

"ఏరి అబద్ధమండీ! నా కొడుకు చచ్చిపోవడమా .. అబద్ధమాడేందుకు కొడుకుని చంపుకునే కతినాయ్యలెవరైనా వుంటారా?" వస్తూవున్న కోపాన్ని ఆపుకుంటూనే వున్నాడు కొండయ్య.

"కొడుకుపస్తే కొట్లో ధాన్యం యెలా తీసికెళ్ళగల్గావ్?" గుండ్లు పెద్దవిచేసి అడిగాడు నాయుడు. కొండయ్యపళ్ళు చిల్లుపడింది. వస్త్రాలమీద కష్టపడ్డవాళ్ళంటే యేం చేస్తారు? యిలా అనుదిన అభిమానానికి నమ్మకం పెట్టు.

"నేను తీసికెళ్లానండీ! మీ కెలా నో తెల్సింది, అడిగితానికి—నా కొడుకు శవం వస్తుంది రాత్రంతా పడిపున్నానే!"

"నువ్వా! ..... యిన్ని చాలిపీ దొంగవేషాలు. అడిగినిధాన్యం యివ్వాను కాదని కొంగతనం చేస్తావూనా యిన్ని దినాలు యిలాంటివేషాలు తెలుస్తే బక్కనముక్షిని యింట్లో వుంచేవుణ్ణా?"

"అదేంటి బాబూ-అలా అంటారు. యిప్పుడైనా నా కిలాంటి బుద్ధి పుట్టకపోవాలా?"

"పనాళకాలం రానంతవరకు యీ బుద్ధులు పుట్టవు. యిప్పుడు ఆ పనయింది కాబట్టే యీ బుద్ధి పుట్టింది."

"కావాలంటే మా అబ్బాయి నడగండీ బాబూ!"

"మీరంతా కొమ్ము కొంగలు అందరు పలికి చేరిన కొంగతనమేగా— దేవ్వలా తినుకు? అడగటానికి— యిప్పుడా ధాన్యం దాచావో చెప్పు, లేదా పట్టూ లాగి పీలుస్తా" అంటూ పుంజుకు.

కొండయ్య శరీరం ఆవేశం మన్నుకం పణికి పోతూంది; అవాకులంగా అనుటంలో చాలయి నందుకు తన ఖర్మను తిట్టుకుంటాడు. ఆలోచి, దాహంలో నో రెండిపోయి నోట మాటబయటా రాకుండా వుం టనికి ఏం చెప్పాలో, యిలా యజమాన్ని నిన్ను కెప్పాలో అర్థం కావటం లేదు.

"బాబూ! మీవాదాల నాకిగా దెబుతున్నా, నా కా సంగతే తెలీదండి."

"నీ తుప్పు జన్మకు పొట్టుకూడానా! ఛీ! దొంగ దుప్పరాయా! ఇప్పుడు చస్తే పేద విరగడైపోయేది. చెప్పవన్నమాట .. యెందుకు చెప్పావూ అడాపెడా నాలుగు తగలిగిన పనికూడా చెప్పవ్, ఒరేయ్ పెంకా .."అనిపిలవగానే పెంకుడు వచ్చాడు.

"మంచి కర్రతీసుకరా-పీడెలా చెప్పడో చూస్తా, చెప్పకు దెప్పుం రుకుడియుక పోతుందా అడ్డాడు నాయుడు. పెంకుడు లోపలకు పోయాడు. కొండయ్యకు కోపం అంతంతకు హెచ్చు తూంది కానుసుపులో ఆలోచించేదు, అయినాతను చేయ గలిగింది మాత్రం యేముంది; ధనికులు చేయరాని దేముంది- తలచుకుంటే తనను, తన సర్వస్వం నాశనం చెయ్యగలరనుకుని సహనం చూపుతూ పూరుకున్నాడు పెంకుడింతలో మంచికర్ర పట్టుకొని వచ్చాడు,

"పెంకా: నీ దింకా చెప్పకుండు. యేదీ దాంతో ఓదెబ్బ ముసుకులమీద తగలనీయ్, అప్పుడు యెక్కడ దాచాడో జ్ఞానం వస్తుందేమో" అన్నాడు నాయుడు.పాపం! పెంకుడికి చేతులు రావటంలేదు. కోటి పనివానిపై యెలా చెయ్య చేసుకుంటాడు, పెనుకకు జంకాడు. నాయుడు మళ్ళీ గర్జించి.

"ఈ: కానీ రా పెంకా ... చూస్తావేం? యిందులో నీవూ భాగముందేంటి?"అనగానే పెంకుడికి ఎచ్చగయ్యాయ్. తన మీద కూడా నింద నారోపిస్తాడేమోనని కర్రతో కొండయ్య ముసుకులు మీద కొట్టాడు. ఆసలే తిండి లేక బలహీనంగావున్న కొండయ్య ఆ దెబ్బతో "అమ్మా" అని క్రింద కూరిగాడు. పేదవా రేప్పు, ధనికులకు విరోధంగా వుంటుందేమో!...నాయుడు నవ్వుతూ.

"ఏంరా! యిప్పటికైనా చెప్తావా? యింకా జబ్బ పుష్టి చూపించ మంటావా?" అన్నాడు.

"బా....బూ: మీ రేం చేసినా నాకు తెలీంది యేలా చెప్తానండీ"

"నీకు తెలీదూ: తెలిసినట్టు చేస్తనుగా" అని పెంకుడి చేతిలో కర్ర తన తీసుకుని పళుపున కొట్టినట్టు కొట్టాడు. కొండయ్య గోల విని వీధిలో పోయే చాలమంది పోగయ్యారు. కాని యెవ్వరూ కిక్కురుమనలేదు. యీ సంగతి ఆ నోటా, యీ నోటా, మాలపల్లె చేరుకుంది. చంటిపిల్లాణ్ణి అక్కడే వుంచి సూరమ్మ పరుగునవచ్చింది. అప్పటికిక్కడ వున్న మగపుడుగంతా చేరుకున్నారు. నాయుడింట్లో. ఇంతమంది యెదుట కొట్టడానికి ధైర్యం చాలిందికాదు నాయుడికి నోటికొచ్చినట్టు తిట్టుతూనే వున్నాడు. కొండయ్యక్రింద పడి మూలుగుతూనే వున్నాడు. సూరమ్మ ఆమాంతంగా పోయి అతన్ని హత్తుకుని యేడ్చింది.

నాయుడి చేతిలో కర్రను అందరూ చూశారు. ఆ పచ్చినవారిలో ఓ మాలపల్లె నివాసి;

"ఎందుకు బాబూ! వాణ్ణలా బాదావు. కాస్త ప్రాణాలు గుటుక్కుమంటే యేం చేస్తావు?" అన్నాడు.

"ఎందుకా? దొంగతనం చేసినందుకు. నా కొట్లో ధాన్యం వీడే దొంగిలించాడు. మీతో కలిసి."

"మీకు పెద్దలెవుండి ఆలోచించకుండా మాట్లాడకండి బాబూ! డబ్బుయితే మీ కుండి గాని, మా కభిమానం వుంది. పాపం! కొండయ్య రాత్రంతా కొడుకు శవం దగ్గర కూర్చుంటే దొంగితనం చేశాడని యెలా అనుకుంటారు?"

"చాల్లేరా! దెప్పొచ్చావ్....."యింకేమో అనబోయాడు. కాని యింతలో పోలీసువచ్చి—

"దొరికారండీ దొంగలు, నాయుడుగారూ!" అన్నాడు.

"ఎక్కడ?" ఆతృతగా అడిగాడు.

"కాలువగట్టుప్రక్క బండి నాపి వండు కుంటున్నారు. మా కనుమానం కలిగి భయపెట్టాం. తిత్తిపాటులో వున్న డబ్బు లన్నీ చెప్పారు."

"అయితే, ఈ పూరువాళ్ల కారన్నమాట"

"కాదు. అన్నీ యేర్పాట్లతోనే పైపూరు నుండి వచ్చారు. వాళ్ళ అరెస్టు చేసి పట్నం పంపించేశా. మీ ధాన్యం మాత్రం మీకు చెప్పి నన్నీ బొరుకలేదు. ఏం చేశారో యింతా మాకు తీయలేదు" అంటుంటే—

"కారణం లేకుండా కొండయ్యను చావ మోదారు" అని సమూహంలో ఓ కంఠం అంది. పోలీసు కిందపడి లేచి నయిత్తిస్తూన్న కొండయ్యను చూస్తూ "ఎవరు కొట్టారీ మనిషిని" అన్నాడు.

"మీ ప్రక్కనున్న ధనిక నాయుడే" ఒకే నాటి యెద్దో గొంతులు అన్నయ్. పోలీసు ఆశ్చర్యంగా నాయుడు కేసి చూశాడు.

"అంతా ఓ పెద్ద కథ లెండి! మీ రింకా భోజనం చెయ్యలేదట్టుంది పదండి" అంటూ అతన్ని తీసుకుపోయాడు నాయుడు!

"పేదవాళ్ళ చూచేవా లెవ కున్నారులే" అన్నాడొకాయనఅక్కడినుంచి పోతూ. మాలపల్లె యువకులంతా కొండయ్యను మెల్లగా కూర్చు చేర్చారు.

ఆ రాత్రి ఆ గుడిశెలో దీపం కూడా లేదు. అంతా నిశ్శబ్దంగావుంది ఆ ప్రశాంతతలో అప్పుడప్పుడు కొండయ్య మూలుగులు వినిపిస్తున్నయ్-చంటి పిల్లాడు కెవ్వుమని కేకవేస్తున్నాడు.

వ్యాసవిభాగం

తేనెసోలు

రచయిత: విన్నాగ్ వేదము వెంకట కృష్ణశర్మ. పుటలు: 93. వెల: 1-4-0 ప్రచురణకర్త: రచయిత, 66, నామినాయుడి, మాగ, మద్రాసు-7.

ఇదొక ఖండ కావ్యాలసంపుటి ఇందున్న లోగడ పత్రికలలో ప్రచురితాలు. దీనిలో "మనకోళ "రూపులో పాతకులను అందాయి. శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు పీఠికలో చెప్పినట్టు "వీరికి పద్యములు చెప్పులలో నెంతటి ప్రజ్ఞయున్నదో గేయములు రచించుటలోనుకు నంతటి విశేషమైన నైపుణ్యమున్నది.—ఇంతటి ప్రతి పద్యమును రసభావ భంధురమై మనస్సును రంజింప జేయుచున్నది."

నవ్వని పువ్వు

రచయిత: శ్రీ సి. నారాయణరెడ్డి. పుటలు: 35, వెల: 10 అణాలు. ప్రచురణ: రాజ శ్రీ సాహిత్య కళాపీఠము, సికింద్రాబాద్ (దక్కిన్).

ఇదొక గేయనాటికల సంపుటి. సక్షిప్త పువ్వు, పిలుపులేమి, దద్దుకాంతి, ఘన్నస్వరాలు అనే నాలుగు నాటికలున్నాయి వీటిలో మొదటి రెండు హైదరాబాద్ రేడియోలో ప్రసారితాలు. "భిన్న స్వరాలు" ఆంధ్రవారపత్రికలో ప్రచురితం. ఈ గేయ నాటికలను చదివినవారు ఆ పత్రికలో శ్రీ దాశరథిగారన్నట్టు "సాహిత్య గేయాలలో శ్రీనారాయణరెడ్డి నాటికా సంపుటాలవంటి బుటికి రెండు సంధ్యా దీపాల్ని ముట్టించుకుని నారసత్వత కాంతిత్రిని పెంచుకోవాలి." అనడంలో ఏకీభవించకతప్పదు.

రశ్మి

రచయిత:—శ్రీ పి. వి. రామనరసయ్య. పుటలు:-19, ధర తెలియదు. ప్రచురణ:—"నేత" కార్యాలయం, నారాయణగూడ, హైదరాబాద్.

ఇదొక గేయాల సంపుటి. పిలుపు. సహకారవాణి, ఎవుడో, సమానాంతరరేఖలు, భగ్న వీణ, కోకిల, సమరఘోష, ధాని, రైతు, శుభోదయ—అనే గేయాలున్నాయి గేయాలు కార్మిక ప్రబోధాత్మకాలు.

బ్రతుకు బాటలు

రచయిత:—శ్రీ కొత్తపల్లి రంగారావు, (సాహిత్య విద్యాప్రవీణ, భాషాప్రవీణ) పుటలు: 38, వెల ఎనిమిదణాలు. ప్రాప్తిస్థానం: అక్షజోయిస్ ప్రచురణలు, అమృతలూరు, గుంటూరుజిల్లా.

ఇదొక విప్లవగీత గేయ కావ్య సంపుటి. వ్యవసాయకూలి నాయకుడు, అమరజీవి శ్రీ మల్లి కార్జునశర్మకుఅంకితమీయబడింది. వీటిలోనే మెప్పొంచి చిత్రగుప్తుడు, ప్రజాశక్తి, ఉదాత్తాయి, విశాలాంధ్ర, సనాతా, గృహలక్ష్మి, కాగడా, పత్రికలలో ప్రచురింపబడ్డవి. "త్యాగధనుడు" మున్నగు గేయాలు భావోద్వేగంతో తొణికిసలాడుతున్నవి, రచయిత విప్లవపత్రికలో కవిత్వానికీ, జీవితానికిగల సంబంధాన్ని చక్కగా వివరించాడు.

శరణార్థిని

రచయిత:—బళ్ళముడి సీతారామమూర్తి పుటలు: 39, వెల: 12 అణాలు. ప్రచురణకర్త: రచయిత, శ్రీ మహాలక్ష్మి హైస్కూలు, పర్లాకిమిడి.

ఇదొక చక్కని కావ్యం. దేశవిభజన కారణంగా శరణార్థినియైన ఒక ఇల్లాలి విషాదగాథ ఇందు వర్ణింపబడింది.

పొట్టి శ్రీరాములుగారి సంస్కృతి

రచయిత: కొరిని వెంకట రామమూర్తి పుటలు: 12. వెల తెలియదు. ప్రాప్తిస్థానం. శ్రీ బోయిన వైకుంఠరామ, న్యూమార్కెట్, పాతపట్నం, శ్రీకాకుళం జిల్లా.

ఇది అక్షరధర్మస్థాపనకోసం అసువులు బాసిన శ్రీరాములుగారి సంస్కరణ కార్యమును పేరున చెప్పుకొన్నదేగాక. 44 కంద, గీత, సీసాది చందస్సులలో శ్రీరాములుగారి జీవితం చక్కగా వర్ణించబడింది.

పుత్రవతీ హితోపదేశములు

రచయిత: ఈశ్వర సత్యనారాయణకవి. పుటలు: 125, వెల 1-8-0.

ఈ గ్రంథం కన్న తల్లులకు కొంగు బంగారం. "ఆరుపిడ్డ సమర్పణిసిది మొదలు తాను గన్న పిడ్డ కలుదేంపు వచ్చుదాక అను సరింపవలసి వచ్చిన ఆరోగ్య విధులను అనగాప్రసూతితంత్రకౌమార భృత్యములందలి ప్రధాన విషయములను, ఆయుర్వేద సమస్వయముగల శిష్టాచారములను, అనుభూతి రెప్పలుడుకోవటము, పిల్లలకు చికిత్సలను "పసిగాలు" "నల్లరి పిడుకలతో విషయ విభాగము చేసి తేటతెనుగున గీతిపద్యములుగా నాంధ్రలోకమునకు" అందించారు. "పసిగాలే ఆన్నట్లు" తరతరమ్ములనాటి వైద్యముల గనుక, నయిసాటి రెండు పెద్దిదేవ్వలసి ముగుసు, సమయదెన్నగ నేబడి మంచి గనుక, పరిశ్రమించి మైన కాస్త్రమ్ము గనుక" ఈ ఉపదేశాలు శ్రద్ధతో మననం చేయవలసినవి. "పద్యహిత బోధలను ఈ. స. శర్మహస్తు లెంత మేర్చెనెనని" ప్రతి ఇల్లాలు అందగలదనడం నిస్సంశయం.

స్త్రీల సమస్యలు

రచయిత్రి: శ్రీమతి గౌరెపాటి సీతా మహాలక్ష్మమ్మ. పుటలు: 43. వెల: అర్థ రూపాయి. ప్రాప్తిస్థానం: దేశి కవితామందిరి, విజయవాడ-2.

దీనిలో స్త్రీల సమస్యలను చర్చించే 20 చక్కని వ్యాసాలున్నాయి పరిచయవాక్యాలలో శ్రీ గౌరెపాటి వెంకట సుబ్బయ్యగా రన్నట్లు "ఈ వ్యాసాలన్నీ మృదుమధుర భాషలో రచింపబడి, రచయిత్రి హృదయా వేదనను తెలిపి పాఠకులను సుముఖులుగా" చేస్తున్నవి.

శ్రీమద్భగవద్గీత

టీకా తాత్పర్య శ్రీ దరేయి టీసార వారే పాంత సహితమైన దీనికి తెలుగు టీకా తాత్పర్యం రచించినవారు శ్రీ నిర్వికల్పానందస్వామి. చెన్నపురి శ్రీ రామకృష్ణ మఠం వారు దీని ప్రచురించారు.

500 పుటలతో, చక్కని ముద్రణతో పాఠకులకు చవులు పుట్టించే ఈ టీక మూల్యం నాలుగురూపాయలు మాత్రమే. ఇది నాణ్యత కూర్చుండే దీని ప్రచారం తేటతెల్ల పుపుతుంది.

కాంగ్రెస్ భవిష్యత్తు: ప్రపంచ ఫలితాలు

ఇండియాలోనేగాక, ఇతరదేశాలలో కూడా అనేక రాజకీయ పరిణామాలకూ, ఆయా దేశాల ప్రముఖవ్యక్తులకూ సంబంధించిన పరిణామాలను ప్రకటించి జ్యోతిశ్శాస్త్రపండితులుగా ప్రసిద్ధికెక్కిన ప్రొఫెసర్ కె. యస్. స్వామి "వీల్ కాంగ్రెస్ క్లియర్ అవుట్?" అనే శీర్షికతో భారతదేశంలో కాంగ్రెస్ భవిష్యత్తును గురించి ఆంగ్లభాషలో మరొక కొత్త పుస్తకం ప్రచురించారు.

ఇండియాలోని వివిధ రాష్ట్రాలకు, ఆయా రాష్ట్రాల ప్రముఖులకు సమీపభవిష్యత్తులో సంభవించిన సంఘటనలు ఎన్నో ఈ పుస్తకంలో వివరించబడినవి. అఖిల భారతంలో కాంగ్రెసు వ్యవస్థను గురించేగాక, ముఖ్యంగా భవిష్యదాంధ్రరాష్ట్రపు వ్యవహారాలకు సంబంధించి గ్రంథకర్త పేర్కొన్న విషయాలు తెలుగు పాఠకులను ఎక్కువగా ఆకర్షించవచ్చు. ఈ పుస్తకం వెల రూ. 4 లు.

'1953-54 సంవత్సరపు ప్రపంచ ఫలితాలు అనే మరొక ఆంగ్ల పుస్తకంలో శ్రీ కె. యస్. స్వామి బ్రిటన్, అమెరికా, ఇండియా ఈజిప్టు, పర్షియా, చైనా, బర్మా, రష్యా, పాకిస్తాన్‌లకు సంబంధించిన రాజ్యాధ్యక్షవ్యవహారాలను, ఇతర పరిణామాలను సంక్షిప్తంగా చర్చించారు. కొన్ని ఫలితాలను వివరించారు. ఈ పుస్తకం వెల రు. 2 లు. పైరెండు గ్రంథాలు లభించేచోటు: "స్వామీస్ పబ్లికేషన్స్, పోస్టుబాక్సు నెం 59 రు. విజయవాడ."

అమరజ్యోతి

అమరజీవి పొట్టి శ్రీరాములుగారి ముఖ చిత్రంతో,విద్యార్థుల వివిధ వ్యాసాలతో మున్నుటగావుండే అమరజ్యోతి ఉగాది సంచిక మహాకావ్యాలయం చేరింది. గుంటూరుజిల్లా అమరావతిలోని శ్రీ రామకృష్ణ విద్యాపీఠంవారు ప్రచురించే ఈ సంచిక పుటలు 80.

'సౌభాగ్య' వార్షిక సంచిక

తన సహధర్మచారికి మధ్యాహ్న భోజనం తీసుకొని వెళ్లుతున్న పల్లెపడుచు మూడు రంగుల ముఖచిత్రంతో ఇంపులుగొల్పే ఈ సౌభాగ్య వార్షిక సంచికలో శ్రీ జానాయ్యరయం కోసం వ్రాసిన 29 వ్యాసాలు, 11చిత్రాలున్నాయి. గ్రామాయణం (శ్రీమతి పాలంకి సూర్యప్రకాశమ్మ) మనము—మన కుటుంబాలు (శ్రీ గుమ్మలూరు సత్యనారాయణ). వివాహమొక వ్యాపారమా? (శ్రీమతి కొండపల్లి కాదాంబ), సాహిత్య వాఙ్మయం విశిష్టత (శ్రీమతి ఉటుకూరి లక్ష్మీకాంతమ్మ),సబ్బులు (శ్రీమతి వేమరాజు సుభద్రాదేవి) మున్నగు ఉత్తమ వ్యాసాలు, భారతమాత (శ్రీమతి కె. గోమతి),శ్రీ రామ వివాహం (శ్రీమతి పిలకా విజయలక్ష్మి) మున్నగు సుందర చిత్రాలు వున్నాయి. కాని, వార్షిక సంచికలో 'సశేషం' వ్యాసాలు వుండడం పఠితమనస్సును చివుక్కుమన జేస్తుంది 96 పుటల ఈ సంచిక మూల్యం ఎనిమిదణాలే కావలసినవారు "సౌభాగ్య కార్యాలయం, "నం. 7, అలాముదు గార్డెన్ స్ట్రీట్, పిఠాపురం, పిఠాపురం-8." చిరునామాకు వ్రాసి తెప్పించుకోవచ్చు.

కెరెపెట్ వార్తలు

బర్మా షెల్ కంపెనీ తరఫున తమ కంపెనీ పర్యటనలుసాగిరి, నాటించిన విజయాలను

(మిగతా 7 వ పేజీలో)

మీకిలి ప్రజాభిమతమైన వంటకాల సాధనం

బి.టి. వనస్పతి

36, 10, 5 & 2 పౌనుల టిన్నులలో

బ్రహ్మప్ప తవనప్పనవర్ లిమిటెడ్,
దావణగిరి (మైసూరు స్టేటు)

BTZ-5T6

రాజమలక తైలం: [illegible] సత్ఫలదవ్యములచే సుగంధభరితము గానిమలచిరకత. ఇది మెదడుకు చల్లదనము నిచ్చుటయే కాక, చక్షుమిషకు ఆరోగ్యము కలుగజేసి వాళ్ళను అందము, [illegible] తలలోనుము. అతిశ్రమకు [illegible] ఉష్ణమును తగ్గించును. విద్యార్థులకు, మెదడుతో పనిచేయు యువకులకు, సామాన్యులకు ముఖ్యము. [illegible] కాని. కేవలం పలకలు మాత్రమే సరాసరి, [illegible] తలకు పట్టు.

ఆయుర్వేదాచార్య ఎ.మాధవ మేనన్, A.M.A.C.E.

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్స్
107-108, బ్రాడ్వే
మద్రాసు-1

PHF 4116